సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర-పరవాడ: పల్లె పండగ వారోత్సవాల్లో భాగంగా వాడచీపురుపల్లి, నాయుడుపాలెం పంచాయతీల్లో ఎంజీఎన్ఆర్ ఇజిఎస్ నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శనివారం ప్రారంభించారు. దలాయిపాలెం, నరసాపురం, పోలిరెడ్డి పాలెం, తారక రామయ్య కాలనీ, వెంకటపతిపాలెం, హస్తినాపురం, దండి నాయుడుగారి ఊరు గ్రామాల్లో నిర్మాణం పూర్తయిన సిసి రోడ్లకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వాడచీపురుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందే ఆరోగ్య సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైల జగన్నాథ రావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, నియోజకవర్గ బీజెపీ అధ్యక్షుడు గొర్లె రామునాయుడు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాస్, సర్పంచులు శివలంక లక్ష్మి, కూండ్రపు వరలక్ష్మి, పంచాయతీరాజ్ అధికారులు, కూటమి నాయకులు కూండ్రపు మధు, కూండ్రపు శ్రీరామమూర్తి, పైల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగ పనులు పూర్తి

ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు...

విశాలాంధ్ర-చోడవరం: జనవరి 11, చోడవరం లోని రైతు బజారుతో పాటు మండలలోని పలు గ్రామాల్లో పల్లె పండుగ పనులు కార్యక్రమంలో భాగంగా మూడు కోట్ల 92 లక్షల 75 వేల రూపాయలతో 21 గ్రామాల్లో 59 పనులు పూర్తి చేసామని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు తెలియజేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన పనులను ఎమ్మెల్యే శనివారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 21 గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి కనిశెట్టి మత్సరాజు, ఈఓఆర్డి ఓ. మహేష్, టిడిపి మండల అధ్యక్షుడు బొడ్డేడ గంగాధర్, మైచర్లపాలెం మాజీ సర్పంచ్ బూరే కనక నరసింహం (బుజ్జి) చందు రాంబాబు, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర-రాంబిల్లి: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలో నారాయణ పురం గ్రామంలో సుమారు రూ.5లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్,రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దూళి రంగ నాయకులు,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వసంతవాడ దిన్‌బాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పప్పల నూకన్న దొర,నాయకులు అందుకూరి ప్రసాద్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

రంగురాళ్ల క్వారీలపై నిరంతరం పర్యవేక్షణ

వివిధ గ్రామాల్లో ప్రజలకు అవగాహన సదస్సులు

నర్సీపట్నం అటవీ రేంజ్ అధికారి లక్ష్మ నర్స్

విశాలాంధ్ర-గొలుగొండ: గొలుగొండ మండలంలో ఆరిలోవ, కరక సాలికమల్లవరం అటవీ ప్రాంతాల్లో ఉన్న విలువైన రంగురాళ్ల క్వారీలపై నిరంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని నర్సీపట్నం అటవీధికారి లక్ష్మీ నర్స్ తెలిపారు. శనివారం అటవీశాఖ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో తమ సిబ్బందితో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి లక్ష్మీనరస్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ గ్రామాల్లో రంగురాళ్ళ తవ్వకాలకు పాల్పడినట్లయితే అటువంటి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కరక ఎల్లవరం సాలికమల్లవరం గ్రామాల్లో గతంలో రంగు రాళ్ల తవ్వకాలకు పాల్పడిన వ్యక్తులపై నిగా పెట్టి వారి కదలికలపై నిరంతరం సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు. ఎవరైనా అక్రమంగా రంగురాళ్ళ తవ్వకాలకు పాల్పడినట్లైతే సంబంధిత అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని అలా సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోపిక ఉంచడం జరుగుతుందని ఈ సందర్భంగా రేంజ్ అధికారి లక్ష్మీ నర్స్ తెలిపారు.

దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలి

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పాత్రపల్లి.వీరు యాదవ్ ఆధ్వర్యంలో జనవరి 4 లూయిస్ బ్రెయిలీ జయంతి వారోత్సవాల్లో భాగంగా.. ముందుగా బ్రెయిలీ క్యాలెండర్ ని ఆవిష్కరించి అనంతరం ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా.. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం సభ్యులు 100మంది దివ్యాంగులకు, యలమంచిలి అమ్మ వెల్ఫేర్ సొసైటీ కుంచ.అరుణ్ కుమారి చేతుల మీదుగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దివ్యాంగులు తమ వైకల్యానికి చింతించకుండా మనోధైర్యంతో జీవించాలని, దివ్యాంగులు శ్రద్ధతో చదువుకొని మంచి విద్యావంతులై, ఉన్నతమైన స్థానంలో ఉండాలని, ఒక లూయిస్ బ్రెయిలీ, ఒక హెలెన్ కెల్లర్, ఒక స్టీఫెన్ హాకింగ్ లాంటి వారిని సపూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం వీరు యాదవ్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి యలమంచిలి అమ్మ వెల్ఫేర్ సొసైటీ కుంచ.అరుణ్ కుమారి, కాంక్రీట్ మిల్లర్స్ అసోసియేషన్ వియ్యపు.అప్పారావు సహకారంతో ఈ వస్త్రాలు పంపిణీ చేసి దివ్యాంగులందరికీ భోజనం పెట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అమరపల్లి సి.హెచ్ రామన్ రాయ్‌ఎక్స్ సుబేధార్, ఇండియన్ ఆర్మీ, కె.రవితేజ స్కూల్ అసిస్టెంట్ జడ్.పి.హెచ్.ఎస్ తుమ్మపాళ.కార్యదర్శి మెల్లి.చంద్రశేఖర్, కరణం.శివ 100మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజయ్‌కుమార్ కు ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర-మునగపాక: మండలంలోని తోటాడ పంచాయతీ,గవర్ల అనకాపల్లి గ్రామంలో దిగువ రామాలయం నుంచి ఇటీవల నిర్మించిన రింగ్ రోడ్డు(సీసీ రోడ్డు)ను ప్రారంభించేందుకు వచ్చిన యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ కుమార్ గారికి పంచాయతీ తరుపున ఘన స్వాగతం పలికారు.సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు నేతృత్వంలో కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యేను సత్కరించి అభినందించారు.ఏళ్ల కాలంగా అభివృద్ధికి నోచుకోని రింగ్ రోడ్డుకు మోక్షం కలిగిస్తూ నిధులు మంజూరు చేసారంటూ ఆయనపై ప్రశంసల జల్లు కురిపించారు.పంచాయతీ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాండ్రేగుల వెంకటలక్ష్మి,కూటమి నాయకులు పొలమరశెట్టి మురళి,పంచాయతీ సెక్రటరీ శ్రీలక్ష్మి,సచివాలయ సిబ్బంది,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మినీ గోకులాలు పాడి పరిశ్రమ అభివృద్ధికి జీవం పోస్తాయి

ఉమ్మలాడలో మినీ గోకులాలు ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

విశాలాంధ్ర-మునగపాక: మినీ గోకులాలు రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి జీవం పోస్తాయని యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్ తెలిపారు. మునగపాక మండలం ఉమ్మలాడ గ్రామంలో ఉపాధి హామీ పథకం రూ.2.30 లక్షల నిధులతో నిర్మించిన మినీ గోకులంను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. జిల్లా పశుశంవర్ధక అధికారి డా. బి. రామ్మోహనరావు మాట్లాడుతూ. ప్రభుత్వం మినీ గోకులాల నిర్మాణానికి రైతు షేరు 30 వేలు గా 2.30 లక్షల రూపాయలతో నరేగా నిధులు నుండి అందజేస్తున్నదన్నారు. జిల్లాలో 804 యూనిట్లు జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని, అందులో 236 నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు. మిగిలినవి వివిధ దశలలో నిర్మాణం లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మస్థైర్యాన్ని పెంచేది కరాటే ...

విశాలాంధ్ర-సబ్బవరం: విద్యార్థిని, విద్యార్థులు కరాటే నేర్చుకోవడంతో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా ఆత్మ రక్షణకు పాటు పడుతుందని బ్రిడ్జిటైన్స్ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మదర్ ఆలీస్ అన్నారు. మండలంలోని స్థానిక బ్రిడ్జిటైన్స్ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శుక్రవారం ఓకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 56 మంది కరాటే విద్యార్థులకు స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి ప్రతిభ ఆధారంగా బెల్టులు ప్రధానం చేసారు.అనంతరం 56 మంది విద్యార్థులకు వైట్ ,ఎల్లో,ఆరెంజ్ , గ్రీన్ బ్లూ బెల్టుల,తో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్లు వి. ఎస్. డి ప్రవీణ్, జి. అప్పలనాయుడు, పాఠశాల కరస్పాండెంట్ మదర్ ఆలీస్, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ పునీత, విద్యార్థులను అభినందించారు .

ఆర్.శివరాంపురం లో రెవెన్యూ అధికారుల పక్షపాత వైఖరి

అధికార పార్టీ నేతకు కొమ్ముకాస్తు పేదల జీవనోపాధికి గండి!

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలంలోని ఆర్ శివరాంపురం గ్రామంలో మండల రెవెన్యూ అధికారుల పక్షపాత వైఖరి బట్టబయలైంది. అధికార పార్టీ నాయకుడి కి కొమ్ముకాస్తూ వారి సూచన మేరకు ఎటువంటి జిరాయితీ భూమి లేని నిరుపేద కుటుంబం పశువులు పాకల కలవ ధ్వంసం గడచిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయలేదన్న నెపంతో నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ ఉంటున్న పశువుల పాక స్థలంలో ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు. వివరాలు ప్రకారం గ్రామానికి ఆనుకొని ఆర్ భీమవరం వెళ్లే రహదారిలో సర్వేనెంబర్ -72లో గత 20 సంవత్సరాలుగా సుమారు పది కుటుంబాలు జీవనోపాధి పొందుతూ పశువుల పాకలు తోపాటు కొంతమంది నివసిస్తున్నారు వారిలో నమ్మి అప్పయ్యమ్మ అనే గృహిణి 15 సంవత్సరాలగా అదే స్థలంలో నివాసం ఉంటూ పక్కా ఇల్లు నిర్మించుకొని జీవనోపాధి కొరకు ఆ స్థలాన్ని పశువుల పాకగా వినియోగించుకుంటుంది అయితే గత ఆరు నెలలుగా ఆర్థిక ఇబ్బందులతో పశువుల పాకను పునర్ నిర్మించుకోకపోవడంతో అదే అదునుగా గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయలేదు అనే రాజకీయ కారణాలతో గ్రామానికి చెందిన టిడిపి నేత దేవర తాతాజీ ప్రభుత్వ స్థలంలో ఉంటున్నారని మండల తాసిల్దార్ కు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అదే సర్వే నంబర్ లో సుమారు 10 కుటుంబాలు నివాసం ఉంటున్న సరే వారిని వదిలేసి టిడిపికి ఓటు వేయలేదని కారణంతో కేవలం నమ్మి అప్పయ్యమ్మ కు చెందిన స్థలాన్ని మాత్రమే రెవెన్యూ అధికారులు బాధిత కుటుంబానికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పాక నిర్మించుకోవడానికి సమకూర్చుకున్న కలపను చెల్లాచెదురుగా ధ్వంసం చేసి ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేసారని దీని పై అప్పయ్యమ్మ కుటుంబం మండల తాసిల్దార్ కి పలు దపాలుగా విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతో రెవిన్యూ అధికారులు పక్షపాత వైఖరి స్పష్టంగా కనబడుతుందని దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కక్ష రాజకీయాలు నిరుపేదలపై రుద్దడం వలన పైశాచిక ఆనందం పొందుతున్న సదరు నేత పై తగు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల మండిపడుతున్నాయి.

విద్యుత్ ఛార్జీల పై ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

బుద్ద నాగ జగదీష్

విశాలాంధ్ర-అనకావల్లి: విద్యుత్ వినియోగదారులపై భారం మోపకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. డిస్కం ల రెవెన్యూ లోటు 14,683 కోట్లను భరించేం దుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవ్వవలసిన 14,683 సర్దుబాటు చేస్తామని చెప్పడం రాష్ట్ర ప్రజలు లకు సంక్రాంతి కానుకని అన్నారు. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచమని ప్రజలకి ఇచ్చిన హామీ ప్రకారం గత వైసిపి ప్రభుత్వం హయాంలో జగన్ రెడ్డి ఎన్నికలకు ముందు అమలు చేయవలసిన బకాయి 12 వేల కోట్లు కూడా ప్రభుత్వంపై భారం పడిందని, అయినప్పటికీ గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడం, రైతులకు వ్యవసాయం చేసేందుకు పగటిపూట తొమ్మిది గంటల పాటు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్తును ఉచితంగా అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పడం ఇది ముమ్మాటికి మంచి ప్రభుత్వమని ప్రజల పక్షాన ఉంటుందని నాగ జగదీష్ అన్నారు. అదేవిధంగా ఆక్వా కల్చర్, ఎస్సీ ఎస్టీ వర్గాలకు రాయితీతో విద్యుత్తును అందించాలని నిర్ణయం అమలు చేయడం కూడా అభినందనీయమని నాగ జగదీష్ అన్నారు. నాడు జగన్ రెడ్డి పాలనలో ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలు నడ్డి విరిచారని ఏమైతే ప్రజలు నమ్మకం విశ్వాసంతో కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసి గెలిపించినందుకు ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు భారం లేకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని నాగ జగదీష్ అన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన విద్యుత్ వినియోగదారులకు పీఎం సూర్యఘర్ ముఫ్ బిజిలి యోజన కింద రెండు కిలోవాట్ల రూఫ్ టాప్ పై సౌర విద్యుత్ ప్రాజెక్టును ఉచితంగా అందించాలని ఈ ప్రాజెక్టు కింద కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన 40% ఖర్చులు భరిస్తాయని నాగ జగదీష్ అన్నారు.విలేకరుల సమావేశంలో కుప్పిలి జగన్ కాండ్రేగుల సత్యనారాయణ, బోడి వెంకట్రావు, మల్ల గణేష్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే పల్లెల్లో పండగ వాతావరణం

ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

విశాలాంధ్ర-యలమంచిలి: కూటమి ప్రభుత్వంతోనే పల్లెల్లో పండగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. శనివారం ఏటికొప్పాక గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 27 లక్షలతో సీసీ రోడ్డుని, అలాగే లైన్ కొత్తూరు గ్రామాల్లో 5 లక్షలతో సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధిని పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామాల్లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలను, సిసి రోడ్లను, కమ్యూనిటీ హాల్ లనుప్రతి ఇంటికీ మంచినీరు అందించే బాధ్యత తీసుకుందని దీనిలో భాగంగా వేసినటువంటి సిమెంట్ రోడ్డును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బద్ధపు శ్రీను, రూరల్ అధ్యక్షులు అన్నం బాబ్జి, లవుడు లోవరాజు, లాలం సోమనాయుడు, పిట్ట శ్రీను, చిట్టిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారం ముసుగు.. మన్ను తిన్న తోడేళ్లు



విశాలాంధ్ర-పరవాడ: మండంలోని పెదముషిడివాడ పంచాయితీలో అధికారం మాటున గత వైకాపా పాలనలో కొందరు అక్రమార్కులు రెచ్చిపోయారు. మట్టినే ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకున్నారు. తమతో అంట కాగిన అధికారుల వత్తాసుతో చెరువులు, కొండలు, గుట్టలను ఇష్టారీతిన తవ్వేసి ప్రకృతి విధ్వంసానికి పాల్పడ్డారు. ప్రభుత్వం మారినా ఆక్రమార్కులు తీరు మార్చుకోలేదు. గ్రామానికి చెందిన కొందరు జట్టు కట్టి తుమ్మల బందలో అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారు. భారీ వాహనాలతో కబ్జాలకు, అక్రమ వెంచర్లకు మట్టి తరలించి జేబులు నింపుకొంటున్నారు. చెరువుల్లో మట్టిని ఇష్టానుసారంగా తవ్వేయడంతో అవి కాస్త ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. అక్రమ తవ్వకాలను అడ్డుకోవాల్సిన గనులు, రెవెన్యూ, పంచాయతీ, పోలీసు, సాగునీటి పారుదల శాఖ అధికారులేమో తమకేం పట్టనట్లు వ్యవహరి స్తున్నారు. మరో వైపు అక్రమాలు జరిగాయని గడచిన వైసీపీ పాలనలో గళ మెత్తిన కొందరు కూటమి నేతలు కూడా ఇపుడు మౌనంగా ఉండటం అనేక విమర్శలకు కూడా తావిస్తోంది. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి ఆ పంచాయతీలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కేలండర్ ఆవిష్కరించిన డాక్టర్ అశోక్ కుమార్

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ)కేలండర్ ను ఆసుపత్రి ఆర్‌యంవో అశోక్‌కుమార్, డాక్టర్ లక్ష్మణ శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వైద్య ఉద్యోగులు, వైద్యాధికారులకు ఆయన నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 2025లో వైద్య ఉద్యోగులకు అందరికీ మంచి జరగాలన్నారు ,ఏపీమెడికల్‌ఎంప్లాయిస్ యూనియన్ , రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పెద్దాడ .అప్పారావు మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న బకాయిలు, 12వ పీఆర్సీ కమిటీ వేసి తాత్కాలిక భృతి 36 శాతం చెల్లించాలని, ఉద్యోగులు దాచుకున్న పీఎఫ్, ఏపీజీఎస్ఐ బకాయిలు చెల్లించాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు 100 శాతం వేతనం చెల్లించాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కోన లక్ష్మణ మాట్లాడుతూ .ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ చేసే పోరాటాలకు ఏఐటీయూసీ పూర్తి మద్దతుగా ఉంటుందన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులందరూ అందరూ ఐక్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారానికి యూనియన్ బలోపేతం చేయాలని అన్నారు. కార్యక్రమం లో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాడిం తిరుమల రావు, కోరుప్రోలు సత్యనారాయణ, నంది కోళ్ల దివాకర్, కాళ్ళ విష్ణు,ఎస్ సంతోష్,పెంటకోట రాఘవ,తాళడ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

డైట్ లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు వివిధ రకాల మన సాంప్రదాయములు ప్రతిబింబించేలా వివిధ రకములైన పోటీలను నిర్వహించారు. ఇందులో ముఖ్యముగా పిండి వంటలు తయారుచేయడము, గాలిపటం, ముగ్గులు వేయడం, పాట్ పెయింటింగ్ , స్లో సైక్లింగ్ , సాక్రేస్ , భోగి మంటలు , గొబ్బిల్లు వంటి వివిధ పోటీలను నిర్వహించారు. ముందుగా విద్యార్థులు తయారుచేసిన గ్రామీణ ప్రాంతంలో గల ఇళ్ళు ఉట్టి పడేలా నమూనాలను తయారు చేసి అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ భోగి మంటలను వెలిగించారు. మాట్లాడుతూ. విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలు విలువలు పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని అదే విధంగా విద్యార్థులలో ఉన్న నైపుణ్యతను వెలికితీసే విధంగా విద్యార్థులకు శిక్షణ కళాశాల అధ్యాపకులు ఇస్తారని తెలిపారు. కళాశాల సిబ్బందికి నిత్యావసర సరుకులు అందజేశారు. భోగి,సంక్రాంతి, కనుమ,ముక్కనుమ శుభాకాంక్షలు తెలిపారు.అంతే కాకుండా ఈ పండుగ సందర్భంగా విద్యార్థులు మన తెలుగింటి సంప్రదాయ దుస్తులతో నృత్యంలను ప్రదర్శించారు. కళాశాల ప్రాంగణం లో హరిదాసు సంకీర్తనలు, డుడూ బసవన్న విన్యాసాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.పై పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ బాడీ మెంబెర్స్ , ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్.వైకుంత రావు, వైస్ ప్రిన్సిపాల్,డాక్టర్. జె.గణేష్ ప్రసాద్ రెడ్డి, వివిధ విభాగాదిపతులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఈవెంట్ కో ఆర్డినేటర్ షెక్. షబీనా, అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-నాతవరం: సంక్రాంతి పండగ సందర్భంగా నాతవరం మండలంలో ఎక్కడైనా కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని నాతవరం సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ భీమరాజు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టవద్దని, గ్రామాలలో కోడిపందాలు నిర్వాహకులతో పాటు వీక్షకుల పైన కూడా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. సాంప్రదాయ బద్ధంగా సంక్రాంతి పండుగను మండల ప్రజలు జరుపుకోవాలని సూచించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణి



విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని మంగవరం గ్రామానికి చెందిన త్రిపరాల అజయ్ కి రూ. 1.10 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షులు పెదిరెడ్డి శ్రీను, కోనే కొండబాబు, కట్టా శీను, వేములపూడి అప్పారావు, దువ్వ శ్రీనివాస్, బుద్దాల శ్రీను, అనిశెట్టి వెంకట సూరి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందించిన సర్పంచ్

విశాలాంధ్ర-గొలుగొండ : సంక్రాంతి పర్వదినాను పురస్కరించుకొని గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఎఎల్ పురం గ్రామంలో పనిచేస్తున్న పంచాయతీ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు సర్పంచు లోచల సుజాత అందించి తన ఉదార భావాన్ని చాటుకున్నారు శనివారం పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన అనంతరం సర్పంచు లోతుల సుజాత మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు వర్ణనాతీతమని ఆమె కొనియాడారు అలాగే వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని వారందరూ సంతోషంగా ఉంటేనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని దీంతో ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పంచాయతీ పారిశుధ్యకార్మికులు సర్పంచులు రోజుల సుజాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

వాస్తవాలు వెలుగులో విశాలాంధ్ర

ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్



విశాలాంధ్ర-అచ్యుతాపురం: విశాలాంధ్ర పత్రిక వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడం అభినందనీయమని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే నివాసం లో కూటమి నాయకులతో కలిసి ఆయన చేతుల మీదుగా విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు రాజకీయాల కతీతంగా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు . ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర రిపోర్టర్ కొవిరి మంగరాజు , కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూడిమడకలో రిలయన్స్ అధినేత అనిల్ అంబానీ

విశాలాంధ్ర-అచ్యుతాపురం: మత్స్యకార గ్రామమైన పూడిమడకలో పర్యటించిన రిలయన్స్ అధినేత అనిల్ అంబానీని యలమంచిలి నియోజవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరిశ్రమలు స్థాపనకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుందని పెట్టుబడులు పెట్టాలని ఎమ్మెల్యే కోరినట్లు తెలిసింది .

ఆధ్యాత్మిక సేవలో పాల్గొనాలి



విశాలాంధ్ర-అచ్యుతాపురం : ఆధ్యాత్మిక సేవలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలో దుప్పుతూరు గ్రామంలో ధనుర్మాస వేడుకల్లో పాల్గొన్న ఆయన భజన బృందానికి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రగడ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతో పాటు సమాజ సేవాలో ముందుండాలన్నారు.

జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలంలో పెద్ద గుమ్ములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ పోటీలను శ్రీ ఆదర్శ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ సీతారామరాజు, ప్రముఖ వైద్యులు అనిల్ వర్మ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. అంతేకాకుండా ముగ్గుల పోటీలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నాయకులు భద్ర రావు, శ్రీనివాస్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దేవరాపల్లిలో మండల దళిత ఐక్యవేదిక సమావేశం

విశాలాంధ్ర-దేవరాపల్లి: దేవరాపల్లి మండల కేంద్రంలోని దేవరాపల్లిలో ఆదివారం దళిత సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల నాయకులు కాటపల్లి అప్పారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక అంబేద్కర్ కాలనీలోని సన్యాసమ్మ ఆలయం ఆవరణలో మధ్యాహ్నం రెండు గంటలకు ఈ సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల దళిత సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని మండల నాయకులు కాటపల్లి అప్పారావు కోరారు.

అనారోగ్యంతో బాధపడుతున్న నాయకుడిని పరామర్శించిన రవికుమార్

విశాలాంధ్ర-సబ్బవరం: అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ నాయకుడు కోన అప్పారావు ను నియోజకవర్గం వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గండిరవికుమార్ శనివారం పరామర్శించారు. మండలం లోని బోదువలస పంచాయతీ వార్డ్ మెంబెర్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కోన అప్పారావు ఇటీవల అనారోగ్యం తో ఇబ్బంది పడుతూ ఇంటివద్దనే ఉంటున్న విషయం తెలుసుకొని ఆయన తన ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్యంపై అన్ని విషయములు అడిగి తెలుసుకొని అనంతరం ఆయనకు ఆ భగవంతుడు మీకు మీ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదిం చాలని ప్రార్థించారు. గండి రవికుమార్ ఆయనతో బోదువలస సర్పంచ్ నేబర్తి శ్రీనివాసరావు, మల్లునాయుడుపాలెం సర్పంచ్ బోను నాయుడు, వైస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షులు యడ్ల నాయుడు, కోన శ్రీను, రేవడి ఈశ్వరరావు వైసీపీ కార్యకర్తలు ఉన్నారు.

అక్షర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని గుల్లేపల్లి అక్షర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో సంక్రాంతి సంబరాలు కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బి. అప్పారావు ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగవల్లులు, భోగి మంటలు, భోగి పళ్ళు పోయుట, గాలిపటాలు ఎగరవేయడం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి, స్థానిక ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు,పెందుర్తి నియోజకవర్గ వైసీపీ నాయకులు గండి రవికుమార్ ముఖ్య అతిథులు గా విచ్చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనుమరుగుతున్న తెలుగువారి సాంప్రదాయ పండుగలను పాఠశాలలో నిర్వహించి విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులు ధరించడం, సాంప్రదాయ సంస్కృతులను ప్రదర్శించి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి ప్రాముఖ్యత ను గండి రవికుమార్ విపులంగా వివరించారు. అలాగే మొగిలిపురం ఆదిత్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో వైసిపి నాయకులు గండి రవికుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ & కరెస్పాండంట్ బి. అప్పారావు, ఉపాధ్యాయులు బి. వి అప్పారావు, జామి శ్రీను, రమణ,మాజీ ఎంపీపీ గండి దేముడు, వైసీపీ యువజన విభాగం మండల అధ్యక్షులు యడ్ల నాయుడు, బోను నాయుడు, నేబర్తి శ్రీనివాసరావు,సిరపరపు వాసు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుడారై ఉత్సవం

విశాలాంధ్ర -యస్. రాయవరం : మండల కేంద్రం ఎస్. రాయవరం లో శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుడారై ఉత్సవం నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఆలయ అర్చకులు చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉత్సవం వేదమంత్రాలు తో కన్నుల పండుగగా జరిపారు భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బొలిశెట్టి గోవిందరావు, మాజీ ఎంపీటీసీ కొణతాల శ్రీనివాసరావు, ఆలయ నిర్వహకులు కుర్రా కాశి పాల్గొన్నారు.

లింగరాజుపాలెం లో కొవ్వొత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర -యస్. రాయవరం : లింగరాజు పాలెం గ్రామంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం పై దాడి చేసిన సంఘటన నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. గ్రామంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహంపై దుండగులు దాడి చేసి 12 రోజులు అవుతున్న పోలీసులు ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. క్షత్రియ సేవా సమితి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని దీనిపై ఉన్నతాధికారులు తోపాటు హెూం మంత్రి వంగలపూడి అనిత స్పందించి చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు ఎం. అప్పలరాజు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ రాజేష్ క్షత్రియ సేవా సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కొత్తగా 'రెల్లి (ఎస్సీ) కుల గణన' చేపట్టాలి

సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేయాలి
కొత్త కులగణన జరిగిన తరువాతే వర్గీకరణ చేయాలి
వర్గీకరణలో రెల్లిలకు 5 శాతం కేటాయించాలి
రెల్లి కార్పొరేషన్ వెంటనే ప్రకటించాలి

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: కొత్తగా రెల్లి (ఎస్సీ) కుల గణన ప్రభుత్వం చేపట్టి కొత్తగా కుల గణన చేయమని చెప్పిన సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేయాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జిల్లా ఎస్సి ల జనాభా లెక్కలను పత్రికాముఖంగా ప్రకటించాలని రెల్లి కుల సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల అజయ్ ప్రసాద్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, కొన్ని దుష్ట శక్తులు రెల్లిలకు మళ్ళీ రిజర్వేషన్ ఫలాలు అందకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని రెల్లీలు ఇది గమనించి మరల రెల్లిల హక్కులకోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం వద్ద ఉన్న ఎస్సీ జనాభా లెక్కలను అనుసరించి, దాని ఆధారంగా ఇపుడు తనిఖీ చేయడం కాకుండా, నూతనంగా రెల్లి (ఎస్సీ) కుల గణన చేపట్టిన నాడే రాష్ట్రవ్యాపితంగా 20 లక్షలవరకు ఉన్న రెల్లీలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం దగ్గర ఉన్న పాత డేటాలో రెల్లీల జనాభా అతి తక్కువగా నమోదు చేసి రెల్లీలకు మోసం చేశారన్నారు. ఎస్సిల కులగణ న పై రాజీవ్ మిశ్రా కమిషన్ నియమించిన సమయం లో ఇప్పుడైనా రెల్లీలకు న్యాయం జరగాలంటే ఇపుడు కొత్తగా రెల్లి (ఎస్సీ) జనాభా లెక్కలను రాష్ట్రవ్యాపితంగా తీయాలని అప్పుడే రాష్ట్ర వ్యాప్తంగా అధిక జనాభా కలిగిన రెల్లీలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. జనాభా లెక్కల్లోనే రెల్లీలకు గతంలో రెల్లి ల జనాభా తప్పుడు లెక్కలు చూపించి మోసం చేశారని ఇప్పుడు కూడా మళ్ళీ మోసం చేసే కుట్రలు మానుకోవాలని అన్నిరంగాలలో మాలలు, మాదిగలు అభివృద్ధిచెందారని రెల్లీలు అట్టడుగునే అన్యాయమైపోయి ఉన్నారని ఇప్పుడైనా అభాగ్యులైన రెల్లీలకు ప్రభుత్వం న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్సీ కుల గణన కొత్తగా చేపట్టాలని పాత డేటాలో రెల్లి జాతి జనాభా సరిగా నమోదు కాలేదన్నారు. దీనిలో మోసం జరిగిందని, కొత్త కులగణన జరిగిన తరువాతే వర్గీకరణ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెల్లిలు సుమారు 20 లక్షల జనాభాగా ఉన్న విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో అత్యంత వెనుకబడి ఉన్నారని వర్గీకరణలో రెల్లిలకు 5 శాతం కేటాయించాలని రెల్లి కార్పొరేషన్ వెంటనే డిక్లేర్ చేసి ప్రకటించాలి ప్రత్యేక పెకేజ్ ఏర్పాటు చేయాలని రెల్లిలకు కూడా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యునివర్సిటిల్లో రెల్లి లకు ప్రత్యేకంగా పీజీ సీట్లు కేటాయించాలని మెడికక్ కాలేజీల్లో డాక్టర్ కోర్సులు చదువేందుకు రెల్లి విద్యార్థులు కు సీట్లు కేటాయించి పీహెచ్డీ చేసిన మా పిల్లలకు ప్రైఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. పారిశుధ్య కార్మికులమైన మాకు పెర్మనెంట్ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా గొటివాడ సామ్రాట్ కుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సబ్బవరం : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, డా. బి. ఆర్. అంబేద్కర్ జాతీయ సేవా రత్న గొటివాడ సామ్రాట్ కుమార్ జన్మదినం వేడుకలు మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ జన్మదిన వేడుకలు సందర్భంగా మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సబ్బవరం గ్రామంలోని పారిశుధ్య కార్మికులు, భవన నిర్మాణ కార్మికులుకు,అనాధలుకు అన్నదానం చేసారు.అలాగే గొర్లివానిపాలెం గ్రామంలో వితంతువులకు, వృద్ధ మహిళలు కు వస్త్రాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పెందుర్తి నియోజకవర్గం కో కన్వీనర్ రెడ్డి రామునాయుడు మాట్లాడుతూ పార్టీలో ఎంతో చురుకుగా వ్యవహరించే సామ్రాట్ జన్మదిన సందర్భంగా ఇటువంటి కార్యక్రమంలు చేయడం ద్వారా పార్టీ సిద్ధాంతాలును ప్రజల్లోకి తీసుకువెళ్లేలా మరింత కృషి చేయాలని దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపతి అప్పారావు, ఆకాష్ కుమార్, నీటిపల్లి గౌరి, పారిశుధ్య కార్మిక నాయకులు దొమ్మిసి పెంటరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జిటైన్స్ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని స్థానిక బ్రిడ్జిటైన్స్ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ మధర్ ఆలీస్, ప్రధాన ఉపాధ్యాయురాలు సిస్టర్ ప్రనీత ఆధ్వర్యంలో వలు సంస్కృతక కార్యక్రమాలు నిర్వహించారు. వాటిలో ముఖ్యంగా రంగవల్లికలు, కళానైపుణ్యాలు, హరిదాసు వేష ధారణ, ప్రసంగాలతో చిన్నారులు ప్రతిభను కనబరిచారు. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో అందరినీ అలరించారు. తెలుగుదనం ఒట్టి పడేలా సాంప్రదాయ దుస్తులు ధరించడం సాంప్రదాయ సంస్కృతిని ప్రదర్శించి సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సతీష్ కుమార్ చే సంక్రాంతి సంబరాలు గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-మునగపాక: మేజర్ పంచాయతీ మునగపాక గ్రామంలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా గోడపత్రికను ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ముఖ్య రాజకీయ ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ చేతుల మీదుగా జనతా గ్యారేజ్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగను ప్రజలందరూ సంతోషంగా గడపాలని తెలిపారు.మునగపాక గ్రామంలో ప్రతి ఏటా బైపాస్ రోడ్డులో ఎడ్లు,గుర్రపు పందాలు పోటీలు ప్రతి సంవత్సరం చక్కగా నిర్వహిస్తున్నారని కొనియాడారు.ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దాడి అప్పలనాయుడు,పెంటకోట శ్రీరామ్మూర్తి,ఆదారి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన శ్రీ ప్రకాష్ కేరింతలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు బాల ఉద్యానవనం నుండి 5 వ తరగతి వరకూ విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన కేరింతలు కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రాంత కార్యకారిణి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ అధ్యయన కేంద్రం కార్యదర్శి, శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం సమన్వయకర్త వోలేటి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులతో ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు ఆశలు, ఆకాంక్షలు కలిగి వుండాలని, ఆనందంగా జీవితం గడపాలని, అవసరమైనప్పుడు దేశం కోసం త్యాగం చేసే ధైర్యం కలిగి ఉండాలని సూచించారు. స్వామి వివేకానంద చెప్పినట్లు విద్యార్థులు సింహం వంటి గుండె ధైర్యం, సాహసం కలిగి ఉండాలని అటువంటి వారిని మాత్రమే విజయం వరిస్తుందని తెలిపారు. లక్ష్యం అందరికీ ఉంటుందని త్వరగా చేరుకునే వ్యూహం, నైపుణ్యం కలిగి ఉండాలని తెలిపారు. కన్న బిడ్డల భవిష్యత్ కోసం తమ వర్తమానాన్ని త్యాగం చేస్తున్న తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తెచ్చే ఉత్తమ పౌరులుగా విద్యార్థులు ఉండాలని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేతలు సిహెచ్.వి.కె. నరసింహారావు, అజయ్ ప్రకాష్, విజయ్ ప్రకాష్, ఎం.వి.వి.ఎస్.మూర్తి, కన్వీనర్ టి.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

ఆందోళనకు దిగిన కార్మిక సంఘం సిటూ
న్యాయం చేయాల్సిందిగా ఎమ్మెల్యేకు వినతిపత్రం

విశాలాంధ్ర-చోడవరం: జనవరి 11, ది. చోడవరం కో ఆపరేటివ్ సుగర్స్ (గోవాడ) కార్మికులకు గత నాలుగు నెలల నుంచి బకాయి పడ్డ 6 కోట్ల రూపాయల వేతనాలను తక్షణమే చెల్లించాలని కార్మిక సంఘం సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫ్యాక్టరీ గేటు వద్ద శనివారం కార్మికులతో ఆందోళనకు దిగారు. ఫ్యాక్టరీ గేటు వద్ద జరిగిన కార్మిక సంఘాలు నిరసన సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి వి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ యాజమాన్యం , రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఫ్యాక్టరీలోని పర్మనెంటు, ఎన్.ఎం.ఆర్, కాంట్రాక్ట్, ఓచర్ పేమెంట్, కార్మికులకు సుమారు 352 మందికి జీతాలు లేక కుటుంబాలతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్మికులకు బకాయి పడ్డ ఆరు కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పండగ పూట కార్మికులకు వేతనాలు లేకుండా పస్తులు పెట్టడం ఎంతవరకు న్యాయం అని నిలదీశారు. ఎన్నికలు ముందు కూటమి పార్టీ నాయకులు ఫ్యాక్టరీని ఆధునికరించి రైతులు, కార్మికులకు బకాయిలు లేకుండా చేస్తామని చెప్పిన మాటలు నేటికీ నెరవేరలేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని బకాయిలు విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజుకు కార్మిక సంఘాలు, సభ్య రైతులు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన వారిలో చోడవరం మండల నాయకులు ఎస్.వి నాయుడు, ఎం.డి.ఎం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య "డావిన్సీ" కే సాధ్యం

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో ఉన్న డావిన్సీ అంతర్జాతీయ పాఠశాల రెండవ రోజు ఉత్సవ్ 2025 లో భాగంగా యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని అద్భుతంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డావిన్సీ అంతర్జాతీయ మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సుందరయ్య డైరెక్టర్ రమణాజీ ,ప్రిన్సిపల్ మీనా మిశ్రా,ఇంగ్లీష్ టీచర్ సుజాత అండ్ నాగులపల్లిలో మెడిటేషన్ సెంటర్ అధినేత్రి నేటి కార్యక్రమాలు స్విమ్మింగ్ జూనియర్స్ అండ్ సీనియర్స్,స్కేటింగ్,జూడో,కరాటి అథ్లెటిక్స్ 100 మీటర్స్ ,400 మీటర్స్ రిలే బాల ,బాలికలకు విభాగాలలో పెట్టడం "మంట లేని వంట"జరిగింది. తల్లిదండ్రులకు పాటల పోటీలు పెట్టి గెలిపించిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ చదువు కావాలంటే ఒక చోట,ఆటలు,పాటలు కావాలంటే మరోచోట వెతుక్కుని ఈ రోజులలో శారీరక మానసిక దృఢత్వంతో,సాంస్కృతిక కార్యక్రమాలే కాకుండా క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి పట్టణ చదువులకు ఏమాత్రం తీసుపోని అద్భుతంగా మన పరిసరాల్లోనే ఉండడం మనందరి అదృష్టంగా భావిస్తున్నామని ఇలాంటి ఆలోచనతో మేనేజింగ్ డైరెక్టర్ ఆలోచన అద్భుతమని కొనియాడారు. అదేవిధంగా స్కూల్ నందు మన నాలుగు హౌసెస్ లో గెలుపొందిన రెండు హౌసెస్ కి బహుమతి ప్రధానం చేయడం జరిగింది ఇందులో మొదటి హౌస్ ధృతి హౌస్ కాగా రెండవ స్థానంలో మైత్రి హౌసెస్ గా నిలిచినందుకు వారికి ట్రోఫీలు ఇచ్చి విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పరిసర ప్రాంతాల ప్రజలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఘనంగా ఒడ్డే ఓబన్న జయంతి

విశాలాంధ్ర-అనకాపల్లి: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్తరాంధ్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు కె.ఎల్. జె మోహనరావు , కుంది వెంకట సూర్యనారాయణ, గోవింద్, జామి రాము, దిమిలి సన్యాసిరావు తదితర సంఘ ప్రతినిధులు ఆ మహనీయుడికి చిత్రపటానికి పూజలు జరిపి ఘనంగా నివాళులు అర్పించారు. , వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపినందుకు ప్రభుత్వానికి సంఘా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు, స్వాతంత్ర్యం లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన ఓబన్న స్ఫూర్తిని యువత ఆదర్శం గా తీసుకోవాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లిజిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి, యూనియన్ నాయకుడు పిలా నారాయణరావు, నాగేశ్వరరావు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి

విశాలంధ్ర -అచ్యుతాపురం : కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు . శనివారం మండలంలో రామన్నపాలెం , కొండకర్ల గ్రామాలలో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా వేసినటువంటి సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధిని పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామాల్లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలైన సిసి రోడ్లను , కమ్యూనిటీ హాల్ లను , ప్రతి ఇంటికీ మంచినీరు అందించే బాధ్యత తీసుకుందన్నారు . సిసి రోడ్లను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు .

వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన నాతవరం ఎస్సై

విశాలాంధ్ర -నాతవరం: నాతవరం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ప్రతిష్టాత్మకంగా కె . ఎస్.ఆర్.యూత్ టోర్నమెంట్ ను శనివారం నాడు నాతవరం సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్.భీమరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పండగల వేళలో గ్రామాలలో యువతను చైతన్యం చేసి, టోర్నమెంట్లు నిర్వహిస్తున్న కేఎస్ఆర్ యూత్ ను అభినందిస్తూ, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్, టిడిపి యూత్ నాయకుడు శెట్టి లోవ, గ్రామ పార్టీ నాయకుడు శెట్టి నానాజీ, చింతకాయల శ్రీను,వైసీపీ నాయకులు పైలా పోతురాజు , వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.